కమీషన్ ఇవ్వకపోతే నిరవధిక సమ్మె

శేరిలింగంపల్లి: తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్లకు ఆరునెలలుగా ప్రభుత్వం ఇవ్వాల్సిన కమీషన్‌ను వెంటనే విడుదల చేయాలని శేరిలింగంపల్లి మండల రేషన్ డీలర్ల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్‌యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్రంలో అతిపెద్ద పండుగ బతుకమ్మ, దసరాల సందర్భంగా కమీషన్‌ను వెంటనే విడుదల చేయాలన్నారు. ఈనెలాఖరు లోగా విడుదల చేయకపోతే అక్టోబర్ 1 నుంచి నిరవధిక సమ్మె చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

1,2 తేదీల్లో దసరా ఉత్సవాలు

రాయదుర్గం: దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని టెలికామ్‌నగర్‌లోని ఆలయంలో రెండు రోజుల పాటు ఉత్సవాలను నిర్వహించాలని నిర్ణయించినట్లు ఆలయ నిర్వాహకులు డి రవీందర్‌రెడ్డి, డి నరేందర్‌రెడ్డి గురువారం తెలిపారు. అక్టోబర్ 1 తేదీ ఉదయం 6 గంటలకు సాయిబాబాకు కాగడ హారతితో ఉత్సవాలను ప్రారంభిస్తామన్నారు. 2వ తేదీ ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు సాయిబాబా మహా సమాధి దర్శనం, లక్ష పుష్పార్చన, సాయంత్రం 4 నుంచి 5.30 గంటల వరకు కాలనీలో సాయిబాబా పల్లకిసేవ ఏర్పాటు ఉంటుందన్నారు. సాయంత్రం 6 గంటలకు ఆలయ ప్రాంగణంలో జమ్మిపూజ ఉంటుందని, రాత్రి 7 నుంచి 9 గంటల వరకు ప్రత్యేక భజన కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు.

శ్రమదానం


రాయదుర్గం: స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా మనూ క్యాంపస్‌లో గురువారం 'ఏక్ దిన్, ఏక్ ఘంటా, ఏక్ సాత్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఫ్యాకల్టీ, అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు శ్రమదానం, మొక్కలు నాటారు. కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛతాహీసేవ-2025 ప్రచార ర్యాలీ నిర్వహించారు.

ఎఫ్‌డీడీఐలో..

రాయదుర్గం: రాయదుర్గంలోని ఎఫ్‌డీడీఐ హైదరాబాద్ క్యాంపస్‌తోపాటు పాత ముంబాయి జాతీయ రహదారి, మల్కంచెరువు పరిసరాల్లో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎఫ్‌డీడీఐ విద్యార్థులు, ఫ్యాకల్టీ, అధికారులు చెత్తాచెదారం, వ్యర్థాలు, పిచ్చి మొక్కలు తొలగించారు. ఆయా ప్రాంతాలను ఊడ్చి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎఫ్‌డీడీఐ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ తేజ్‌లోహిత్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎఫ్‌డీడీఐ సోషల్ ఎన్విరాన్‌మెంట్ క్లబ్ సభ్యులు, ఫ్యాకల్టీ ప్రతినిధులు డాక్టర్ రాంబాబు, అమిత్‌పూరి, రిన్సీ, సౌమ్య, శ్రీవాత్సవ, మణికాంత్, అభిరామ్, హేమ, రోషిత, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సమీక్ష

చందానగర్ : చందానగర్ సర్కిల్- 21 పరిధిలోని చందానగర్, మాదాపూర్, హఫీజ్‌పేట్, మియాపూర్ డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలపై, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై గురువారం సాయంత్రం సర్కిల్ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉపకమిషనర్ శశిరేఖ నేతృత్వంలో ఇంజనీరింగ్, టౌన్‌ప్లానింగ్ అధికారులు, కార్పొరేటర్ మంజుల రఘునాథ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు డివిజన్‌లలో నెలకొన్న సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు. వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేయాలన్నారు. ఈ సమావేశంలో సర్కిల్ 21 ఈఈ ఇంద్రాబాయి, డీఈ శ్రీదేవి, దుర్గాప్రసాద్, ఏఈ సంతోష్‌రెడ్డి, సంతోష్, మన్యం, టౌన్ ప్లానింగ్ ఏసీపీ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


కాత్యాయనీదేవిగా రాజరాజేశ్వరిమాత


శివసాయిక్షేత్రంలో..


పోచమ్మ, ఎల్లమ్మ ఆలయంలో ..


శివసాయిక్షేత్రంలో చండీహోమం


మధురానగర్‌లోని ఎదురుగడ్డమైసమ్మ ఆలయంలో..


గౌలిదొడ్డిలో ..ధాన్యలక్ష్మీ అలంకారం

కాత్యాయనిగా..

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం అమ్మవారు కాత్యాయనిదేవిగా దర్శనమిచ్చారు. ఆలయాల్లో అర్చ నలు, అభిషేకాలు,సామూహిక కుంకుమార్చనలు, పారాయణాలు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయాలు కిటకిటలాడాయి. గచ్చి బౌలి శివసాయిక్షేత్రంలో చండీహోమం, పూర్ణాహుతి చేశారు.

– శేరిలింగంపల్లి జోన్‌బృందం


రాయదుర్గం ఊరపోచమ్మ ఆలయంలో పూజల్లో పాల్గొన్న బస్తీవాసులు


చందానగర్ వేముకుంటలో..


ఓల్డ్ ఎంఐజీ కాలనీలో పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ సింధూఆదర్శరెడ్డి, భక్తులు



నవదుర్గామృతం

మాదాపూర్: శిల్పారామంలో దసరా సందర్భంగా ఏర్పాటు చేసిన శారీ మేళా సందర్శకులను ఆకట్టుకుంటుంది. బనారస్, చందేరి, కోట, ఉప్పాడ, బనారస్, కశ్మీరి చీరలు ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఉత్సవాలలో భాగంగా గురువారం గురువు గౌతమి రవిచంద్ర శిష్యబృందం భరతనాట్య ప్రదర్శన అలరించింది. నవదుర్గామృతం పేరిట నృత్యాంశాలను ప్రదర్శించి అలరించారు. నవదుర్గలుగా గాయత్రీ, నవ్య, మౌనిక, జోషునికా, నిఖిల, శ్రీనిధి, సుభిక్ష, మీనాక్షి, జెస్సీదేవిలు నర్తకిమణులుగా సామియా, ఇందిరా, వసంత, దీక్ష, రష్మిక, వర్ష, జయశ్రీ, షణ్ముఖి, తన్వి, విహ,కౌశిక, ప్రవల్లిక, కాత్యాయని, దేవాంశ తదితరులు పాల్గొని ప్రదర్శించారు.

నాదబ్రహ్మోత్సవ్-2025

మాదాపూర్‌లోని అన్నమయ్యపురంలో నిర్వహిస్తున్న నాదబ్రహ్మోత్సవ్-2025లో భాగంగా గురువారం భరతవేద ఆర్ట్ అసోసియేషన్ గురువు డాక్టర్ వరప్రసాద్ పాటి శిష్యబృందం శ్రీవారి వాహనాలను ప్రదర్శించి సందర్శకులను అలరించారు. ఓం నమో నారాయణ, పెద్దహనుమంతుడు, అదివో అల్లదివో కీర్తనలకు చక్కని అభినయం కనపరిచారు. కళాకారులు సూరజ్, మహిక, గాయత్రి, సంతోషి, కీర్తన, రుత్విక, సత్యశ్రీ, లహరి, రుద్రాక్షి, పాటి వివర్ధన్‌కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



నైపుణ్యం కలిగిన యువతను అందించడమే లక్ష్యం


ఒప్పంద కార్యక్రమంలో ప్రతినిధులు

రాయదుర్గం: చదువుతోపాటు నైపుణ్యం కలిగిన యువతను అందించడమే లక్ష్యంగా ఎఫ్‌డీడీఐలు పనిచేస్తున్నాయని ఎఫ్‌డీడీఐ–హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ తేజ్‌లోహిత్ రెడ్డి స్పష్టం చేశారు. ఒడిశాలో నాన్‌లెదర్ ఫుట్‌వేర్ స్కిల్లింగ్ సెంటర్ ఏర్పాటునకు ఒడిశా ప్రభుత్వంతో ఎఫ్‌డీడీఐ–హైదరాబాద్ గురువారం ఒక ఒప్పందాన్ని కుదుర్చుకుంది.ఈ సందర్భంగా ఒప్పంద పత్రాలను పరస్పరం మార్చుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సహకారం కింద ఎఫ్‌డీడీఐ పరిశ్రమలకు సంబంధించి పాఠ్యాంశాల రూపకల్పన, శిక్షణ, సాంకేతిక నైపుణ్యాన్ని అందిస్తుందన్నారు. భారతదేశం అధిక విలువ గల కెరీర్లకు యువ ప్రతిభను సిద్ధం చేయడంలో కీలక పాత్రను పోషిస్తుందన్నారు. ఒడిశా రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్, సాంకేతిక విద్యాశాఖ మంత్రి సంపద్ మాట్లాడుతూ ఒడిశా యువతకు కొత్త ఉపాధి, వ్యవస్థాపక అవకాశాలను సృష్టించడమే ఈ భాగస్వామ్యం లక్ష్యమని వివరించారు. ఒడిశా ప్రభుత్వ అధికారులు, ఎఫ్‌డీడీఐ హైదరాబాద్ అధికారులు పాల్గొన్నారు.

'బస్తీదర్శన్'

రామచంద్రాపురం(పటాన్‌చెరు): డివిజన్ పరిధిలోని సాయినగర్ కాలనీలో గురువారం బస్తీదర్శన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి కార్పొరేటర్ పుష్ప, విద్యుత్‌శాఖ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ.. కాలనీలోని విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

పండిత్ దీనదయాళ్ సేవలు చిరస్మరణీయం

రాయదుర్గం: భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు పండిత్ దీనదయాళ్ ఉపాధ్యాయ సేవలు చిరస్మరణీయమని గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి పేర్కొన్నారు. గచ్చిబౌలి డివిజన్‌లో ఎన్టీఆర్‌నగర్‌లోని కార్పొరేటర్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు శివాసింగ్, హన్మంతునాయక్, సంజీవ, నర్సింహరాజు, బాలకృష్ణ, సురేందర్, బబ్లూసింగ్, శేఖర్, సుబ్రహ్మణ్యం, శ్యామ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


దీన్‌దయాళ్ ఉపాధ్యాయకు నివాళులు అర్పిస్తున్న కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి, బీజేపీ నాయకులు

మియాపూర్‌లో..

మియాపూర్ : మియాపూర్ మక్తమహబూబ్‌పేట గ్రామంలో బీజేపీ కార్యాలయం వద్ద డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు దీన్‌దయాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో జిల్లా ఓబీసీ అధ్యక్షులు నాగేశ్వర్‌గౌడ్, జిల్లా సెక్రటరీ మాణిక్యరావు, జిల్లా ఎస్టీ మోర్చా జనరల్ సెక్రటరీ విజేందర్ సింగ్, నాయకులు గణేష్, రాజేష్‌గౌడ్, వినోద్ యాదవ్, శివరాజ్, జాజీరావు, శ్రీను పాల్గొన్నారు.

గుల్‌మొహర్‌పార్కు కాలనీలో..

శేరిలింగంపల్లి: గచ్చిబౌలి డివిజన్ పరిధి గుల్‌మొహర్‌పార్కు కాలనీలో బీజేపీ డివిజన్ అధ్యక్షులు శివసింగ్ ఆధ్వర్యంలో పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో మొక్కలు నాటారు. అనంతరం శివసింగ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు నర్సింహారావు, సురేందర్ ముదిరాజ్, దయాకర్, బబ్లు సింగ్, గోపాల్, విశాల్ సింగ్, శ్యామ్లెట్ సంజీవ, శ్యామ్ యాదవ్, కృష్ణారెడ్డి, కళ్యాణ్, భాగయ్య తదితరులు పాల్గొన్నారు.


మియాపూర్‌లో.. బీజేపీ నాయకులు

వాటర్‌ప్లాంట్‌ను తొలగించాలి

మక్తమహబూబ్‌పేట గ్రామస్తుల విజ్ఞప్తి

మియాపూర్ : నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను తొలగించాలని మియాపూర్ మక్తమహబూబ్‌పేట గ్రామస్తులు కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ... మక్తమహబూబ్‌పేట గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా ఓ వ్యక్తి అక్రమంగా బోరు వేసి వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి నీటి వ్యాపారం చేస్తున్నాడని తెలిపారు. దీంతో గ్రామంలో మిగతా బోర్లు ఎండిపోయి నీరు రాక తీవ్ర ఇబ్బందులు వస్తున్నాయని తెలిపారు. ఈ విషయమై గతంలో శేరిలింగంపల్లి తహసీల్దార్‌కు ఫిర్యాదు చేయగా అధికారులు వచ్చి ఆ ప్లాంట్‌ను సీజ్‌చేశారని మరలా కొన్ని రోజులకే తప్పుడు పత్రాలతో అనుమతులు తీసుకువచ్చి తిరిగి ప్లాంట్‌ను కొనసాగిస్తున్నారని చెప్పారు. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిఎడల గ్రామస్తులు ప్రభుత్వ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రవీందర్, గణేష్ ముదిరాజ్, శ్రీనివాస్‌గౌడ్, సారా రాము, కృష్ణ, గంగారం నర్సింహారావు, శ్రీనివాస్ తదితరులున్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

మియాపూర్ : ఆర్టీసీ మియాపూర్ డిపో పరిధిలో శుక్రవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ వెంకటేశంగౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు. మియాపూర్, బాచుపల్లి, మల్లంపేటతో పాటు నిజాంపేట పరిసర ప్రాంతాల ప్రజలు ఆర్టీసీ బస్సు సేవలు, సమస్యలతో పాటు సూచనలు,సలహాలను శుక్రవారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించే డయల్ యువర్ డీఎం కార్యక్రమంలో 9959226420 నంబర్‌కు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

విద్యుత్ సమస్యలపై 'బస్తీ బాట'


చందానగర్‌లో పర్యటిస్తున్న డీఈ యాదగిరి, ఏడీఈ శివకృష్ణ ప్రసాద్ తదితరులు

చందానగర్ : గచ్చిబౌలి సబ్ డివిజన్ తారానగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో గురువారం విద్యుత్ సమస్యలపై ఉన్నతాధికారులు 'బస్తీ బాట' నిర్వహించారు. గచ్చిబౌలి డీఈ యాదగిరి, ఏడీఈ శివకృష్ణ ప్రసాద్, ఏఈ వెంకట్‌నారాయణరెడ్డిలు చందానగర్, ఇందిరానగర్, మంజీరా పైప్‌లైన్ రోడ్డులో పర్యటించి కాలనీ వాసుల నుంచి విద్యుత్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోడ్డుకు అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాల తొలగింపుపై చర్చించారు. విద్యుత్ లైన్ల మరమ్మతులు చేయాలని కిందిస్థాయి అధికారులను డీఈ యాదగిరి ఆదేశించారు. కార్యక్రమంలో తారానగర్ సెక్షన్ లైన్ ఇన్‌స్పెక్టర్లు, లైన్‌మెన్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Public in general are hereby informed that my client, Sri P. Shyam Sunder Reddy, S/o. Mohan Reddy is intending to purchase non-agricultural land totally admeasuring Ac. 0-05.50 gts. (or) 665.50 Sq.Yards out of Sy.Nos. 36/ఆ1/1/3, 36/ఆ1/1/4/1 and 36/ఆ1/1/1/1 of Osman Nagar Village, Ramachandrapuram Mandal, Sangareddy District from (1) Sri Janga Narasimha Reddy, S/o. Raji Reddy, (2) Sri Ramagundam Bharath Kumar, S/o. Kedharinath Sharma, (3) Sri Thakkalapelly Venugopal Rao, S/o. Narayana Rao, for valuable consideration. If anyone person or persons has any legitimate claim or interest in respect of the above said property, he or they may approach the undersigned along with relevant documents within a week from the date of publication of this notice. Any claim thereafter will not be entertained and be deemed as a frivolous one.

Sd/- (B.Ashokvardhan Reddy)
Advocate
Office: Flat No. 202-A, 1st Floor, La Paloma Caves, Road No. 12, Banjara Hills, Hyderabad-500 034.

బతుకునిచ్చే బతుకమ్మ

ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ


బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ మంజుల, మహిళలు

చందానగర్: మహిళలకు బతుకునిచ్చే పండుగ బతుకమ్మ అని ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ పేర్కొన్నారు. గురువారం చందానగర్ డివిజన్ పరిధిలోని గంగారం చెరువు వద్ద భాగ్యనగర పట్టణ మహిళ సమాఖ్య, చందానగర్ సర్కిల్ 21 ఉపకమిషనర్ శశిరేఖ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మహిళలందరికి సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మంజుల రఘునాథ్‌రెడ్డి, ప్రాజెక్టు అధికారి విజయలక్ష్మి, నాయకులు రఘునాథ్‌రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, వెంకటేష్, నరేందర్ బల్లా, కార్యకర్తలు పాల్గొన్నారు.

హెచ్‌సీయూలో..

రాయదుర్గం: హెచ్‌సీయూ క్యాంపస్‌లో తెలుగు విభాగం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. గురువారం సాయంత్రం క్యాంపస్‌లో ఫ్యాకల్టీ, విద్యార్థులు కలిసి బతుకమ్మ ఆడిపాడారు. అంతకుముందు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి భక్తిశ్రద్ధలతో సంబరాలు చేసుకున్నారు.

బతుకమ్మ స్వచ్ఛమైన ప్రకృతి ఆరాధన ఉత్సవం

బతుకమ్మ ప్రకృతి ఆరాధన ఉత్సవమని హెచ్‌సీయూ తెలుగు శాఖ అధ్యక్షుడు ఆచార్య పిల్లలమర్రి రాములు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ స్త్రీల ఆత్మగౌరవానికి దృష్టాంతంగా బతుకమ్మ పండగ నిలుస్తుందన్నారు. పూలనే దేవతలుగా భావించి నిర్వహించే అడవిపూల పండుగ బతుకమ్మ అని అన్నారు. కార్యక్రమంలో తెలుగుశాఖ పూర్వ అధ్యక్షుడు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు, ఆచార్యులు గోనానాయక్, పమ్మి పవన్‌కుమార్, డి విజయలక్ష్మీ, వారిజారాణి, త్రివేణి వంగరి, బి.తిరుపతి, భుజంగరెడ్డి, విజయకుమార్, భాశెట్టి లత, విజయకుమారి, దార్ల మంజుశ్రీ, శైలజ, విభాగాల అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.


హెచ్‌సీయూ తెలుగు శాఖ ఆధ్వర్యంలో..


శిల్పారామంలో..

ఎస్కీలో బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ ప్రారంభం

రాయదుర్గం: మనిషి మనుగడలో బ్యాంకులు ప్రధానంగా మారాయని 'ఎస్కీ' డైరెక్టర్ డా.రామేశ్వర్ రావు పేర్కొన్నారు. గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా క్యాంపస్‌లో బ్యాంక్ ఆఫ్ ఇండియా తమ 85వ నూతన బ్రాంచ్‌ను జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్యాంకింగ్ వ్యవస్థ ప్రజల నిత్య జీవన విధానంలో భాగమయ్యామన్నారు. కార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉన్నతాధికారులు, ఎస్కీ అధికారులు, ఉద్యోగులు, కాలేజ్ చీఫ్ ఎస్ లక్ష్మీకాంతరావు, డాక్టర్ పి రాజారావు తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌సీయూలో '50 ఏళ్ల భారత అత్యవసర పరిస్థితి'పై చర్చ

రాయదుర్గం: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో '50 సంవత్సరాల భారత అత్యవసర పరిస్థితి' అనే అంశంపై పుస్తక చర్చా కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు తమ అభిప్రాయాలను తెలిపారు. రాజకీయ, చారిత్రక, చట్టపరమైన, ఆర్థిక, తాత్విక, అనుభవ, సాంస్కృతిక అంశాల ద్వారా అత్యవసర పరిస్థితి భారతదేశ ప్రజాస్వామ్యాన్ని ఎలా రూపాందించిందో సమగ్రంగా అందిస్తుందని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన రాజకీయ శాస్త్ర విభాగం ఫ్యాకల్టీ జ్యోతిర్మయశర్మ , చరిత్రకారిణి, రచయిత సుమంత బెనర్జీ, ఫ్యాకల్టీ అనఘాఇంగోల్, కెకె కైలాష్ ప్రసంగించారు.